క్లుప్తంగా

కోతుల పట్టివేత



నగరి : మున్సిపల్ పరిధిలో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో అధికారులు దీనిపై దృష్టి సారించారు. కోతులు పట్టే బృందాన్ని రప్పించారు. ఎక్కువగా కోతులు ఉన్న ప్రాంతాల్లో వలలు వేసి పట్టారు. పట్టిన కోతులను అటవీ ప్రాంతాల్లో వదలిపెడతామని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ భూపాల్, ఇన్‌చార్జి పురుషోత్తం తెలిపారు.

కత్తెరపల్లిలో త్వరలో వైద్యసేవలు

కార్వేటినగరం: మండల పరిధిలోని కత్తెరపల్లి గ్రామంలో త్వరలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో సోమవారం నుంచి వైద్య సేవలు అందిస్తామని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి గోపినాథ్ తెలిపారు. పీహెచ్‌సీ ఏర్పాటుకు భవనాన్ని శుక్రవారం పరిశీలించారు. కార్వేటినగరంలో ఉన్న పీహెచ్‌సీని కత్తెరపల్లికి మార్పు చేయనున్నట్లు వివరించారు. వైద్యాధికారి వెంట ఉప సర్పంచ్ కుప్పయ్య, కార్యదర్శి లక్ష్మి ఉన్నారు.

రక్తదానం



పుత్తూరు రూరల్: రక్తదానం ప్రాణదానంతో సమానమని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఏఐఐఈఏ) నెల్లూరు డివిజన్ నాయకులు కృష్ణకుమార్ అన్నారు. యూనియన్ ఆవిర్భావ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎల్ఐసీ కార్యాలయ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు యూనియన్ సభ్యులు, వివిధ కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటముని, దస్తగిరి, లక్ష్మణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాగులో మెలకువలు ముఖ్యం

పాలసముద్రం : మండల పరిధిలోని రైతులు వరి, వేరుశనగ సాగులో మెలకువలు పాటించాలని వ్యవసాయాధికారి డిల్లీప్రసాద్ తెలిపారు. శ్రీకావేరిరాజుపురం పంచాయతీ చెరుముందర కండ్రిగలో శుక్రవారం ఆయన పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సహాయకులు వనజ, రైతులు పాల్గొన్నారు.

డ్రాపౌట్స్ లేకుండా చర్యలు



మాట్లాడుతున్న డీవైఈఓ రఘురామయ్య

పుత్తూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్స్ లేకుండా సీఆర్పీలు, ఉపాధ్యాయులు, హెచ్ఎంలు తగిన చర్యలు తీసుకోవాలని డీవైఈఓ రఘురామయ్య ఆదేశించారు. శుక్రవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సీఆర్పీలకు సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎంఈఓ తిరుమలరాజు, ఉపాధ్యాయులు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

గర్భిణులకు రక్తపరీక్ష తప్పనిసరి

పాలసముద్రం : మండలంలోని గర్భిణులు ప్రతి నెలా క్రమం తప్పకుండా రక్తపరీక్షలు చేసుకోవాలని వైద్యాధికారి మోహన్‌క్రిష్ణ, సూపర్‌వైజర్ సుశీల తెలిపారు. స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎం రాధ, గంగా గౌరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జాబ్ కార్డుదారులకు ఉపాధి



కూలీలతో మాట్లాడుతున్న సర్పంచ్ భాస్కర్‌రెడ్డి

పాలసముద్రం : జాబ్‌కార్డు కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధిహామీ పథకంలో పనులు కల్పించాలని సర్పంచ్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. సింహరాజుపురంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి యశ్వంత్ అధ్యక్షతన ఉపాధిహామీ కూలీలకు గ్రామ సభ నిర్వహించారు. ఫీల్డ్‌అసిస్టెంట్ లక్ష్మణ్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

వైభవంగా మాతమ్మకొలుపు



సారె సమర్పిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ

కార్వేటినగరం: మండలంలోని సుద్దగుంట శ్రీమాతమ్మ ఆలయంలో అమ్మవారి కొలుపు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పట్టువస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం హరికథా కాలక్షేపం నిర్వహించారు. అర్జున తపస్మాన్ ఘట్టాన్ని ప్రదర్శించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి అమ్మవారికి సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

సచివాలయాలతో సత్వర సేవలు



మాంబేడు సచివాలయం



నల్లవెంగనపల్లెలో సేవలు అందిస్తున్న సిబ్బంది

- ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు
- గ్రామాల్లోనే 504 రకాల సేవలు

వెదురుకుప్పం: ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ సత్ఫలితాలనిస్తోంది. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచివాలయ వ్యవస్థ ద్వారా సాకారమైంది. ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు సులభంగా అందుతున్నాయి. గత టీడీపీ పాలనలో నెలల తరబడి కార్యాలయాలు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా అందని సేవలు ఇప్పుడు గంటల్లో అందుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పల్లె ప్రగతిలో కీలక పాత్ర

మండలంలో 13 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. ఇందులో 124 మంది సచివాలయ సిబ్బంది పని చేస్తుండగా 234 మంది వలంటీర్లు గ్రామాల్లో సేవలు అందిస్తున్నారు. ఈ సచివాలయాల ద్వారా 504 రకాల సేవలను ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. మండలంలో బ్రాహ్మణపల్లె, ఆళ్లమడుగు, బొమ్మయ్యపల్లె, కొమరగుంట, మాంబేడు, పెరుమాళ్లపల్లె గ్రామాల్లో సచివాలయ భవనాలు పూర్తయ్యాయి. పాతగుంట, జక్కిదొన, దేవరగుడిపల్లె, పచ్చికాపల్లం, నల్లవెంగనపల్లె గ్రామ సచివాలయాలు చిన్నపాటి పనులు మినహా పూర్తి దశలో ఉన్నాయి. వెదురుకుప్పం గ్రామ సచివాలయం పాఠశాల మైదానంలో నిర్మించారు. తిరుమలయ్యపల్లెలో హైకోర్టు కేసు కారణంగా నిలిచిపోయింది.

మండలంలో సచివాలయ వ్యవస్థ వివరాలు	
గ్రామ సచివాలయాలు -	13
గ్రామ పంచాయతీలు -	25
వలంటీర్ల సంఖ్య -	234
సచివాలయ సిబ్బంది -	124
సేవల సంఖ్య -	504

సమస్యలకు సత్వర పరిష్కారం

సచివాలయంలో జనన, మరణ, వివాహ సర్టిఫికెట్లను ప్రజలు సులభంగా పొందుతున్నారు. రెవెన్యూ, మండల పరిషత్, పంచాయతీ రాజ్, సివిల్ సప్లయిస్, హెల్త్ , ఫ్యామిలీ వెల్ఫేర్, హౌసింగ్, ఆధార్ సేవల కోసం దరఖాస్తు చేసినవారికి నిర్దేశించిన సమయానికి ధ్రువ పత్రాలు అందుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సిన ప్రయాస తప్పిపోయింది. ఊరిలోనే, ఇంటికే వలంటీరు వచ్చి పథకానికి అర్హత ఏంటి, ఏ పథకం వర్తిస్తుంది తదితర విషయాలను వివరించి, వారే ప్రజల చేత దరఖాస్తు చేయిస్తున్నారు. గడప దాటాల్సిన పనిలేకుండా పింఛన్లు, రేషన్, ఇంటి వద్దకే అందుతున్నాయి. ప్రతి సచివాలయం పరిధిలో వివిధ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి వలంటీర్లే అవసరమైన దరఖాస్తులు సేకరిస్తారు. పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్‌కు ఇచ్చి ఆన్‌లైన్‌లో నమోదు చేసిన అనంతరం అధికారులు పరిశీలించి అర్హత ఉంటే వెంటనే ఆమోదిస్తున్నారు.

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య
వైఎస్సార్ పెన్షన్ కానుక -	7841
వైఎస్సార్ ఆసరా -	9284
పేదలందరికీ ఇళ్లు -	1602
రైతుభరోసా -	8754
వైఎస్సార్ చేయూత -	1993
జగనన్న విద్యా కానుక -	3429
జగనన్న అమ్మ ఒడి -	3776
వాహనమిత్ర -	152
కాపునేస్తం -	152
చేదోడు -	116
జగనన్న తోడు -	65
విద్యా దీవెన -	1340

దళారులకు చెక్

ఒకప్పుడు ప్రభుత్వ సేవలు పొందాలంటే ప్రజలు ఎన్నో కష్టాలు పడేవారు. కొన్ని సేవలను పొందాలంటే దళారులను ఆశ్రయించి ఎంతో కొంత తప్పనిసరిగా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి. ప్రస్తుతం సచివాలయ వ్యవస్థ రాకతో అటువంటి ఇబ్బందులు తొలగిపోయాయి. సచివాలయాల్లో అందుతున్న సేవల పట్ల ప్రజలు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకాల అమలులో సిబ్బంది క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయా సచివాలయాల పరిధిలోని వలంటీర్లు క్షేత్ర స్థాయిలో కార్యదర్శులకు సహాయంగా నిలుస్తున్నారు.

ప్రజల వద్దకే పాలన



గ్రామ సచివాయాల్లో దరఖాస్తు చేసుకున్న వెంటనే గంటల్లో పనులు జరుగుతున్నాయి. పేదలు, నడవలేనివారు, దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అవసరమైన సేవలను పొందగలుగుతున్నారు. గ్రామ సచివాలయాల్లో సేవా పరమైన వివరాలు, సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల వివరాలన్నీ అందుబాటులో ఉంచుతున్నాం.

– సుధాకరరావు, ఎంపీడీఓ, వెదురుకుప్పం

తక్షణమే ఆన్‌లైన్‌లో నమోదు



ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే ఆన్‌లైన్ చేయడం. ప్రభుత్వ పథకాలు, ధ్రువీకరణ పత్రాలు మంజూరుకు సంబంధించి వెంటనే సేవలందించడం. సదరన్, మ్యుటేషన్, కుల, ఆదాయ, పుట్టిన, మరణ ధ్రువీకరణ పత్రాలు, వివాహ, గృహ విద్యుత్, వ్యవసాయ బోరు సర్వీసులు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌లు అధికారులు పరిశీలించిన వెంటనే మంజూరు చేస్తున్నాం.

– పి. దేవారెడ్డి, డిజిటల్ అసిస్టెంట్, నల్లవెంగనపల్లె

గడప వద్దకే సేవలు



సచివాలయాలతో 504 రకాల సేవలు ప్రజలకు అందుతున్నాయి. ఇక్కడ విద్యార్థుల నుంచి రైతుల వరకు అవసరమైన సేవలను ప్రభుత్వం పల్లె ముంగిట్లోకి తీసుకొచ్చింది. వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు సకాలంలో, అర్హులకు చేరుతున్నాయి. ప్రజలకు సచివాలయాలు సేవాలయాలుగా మారాయి. గడప వద్దకే సేవలు అందిచడం ప్రజలకు ఓ వరం.

– కుమార్, డీడీఓ, కొమరగుంట

గృహ నిర్మాణంలో కీలక పాత్ర



జగనన్న కాలనీల్లో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాల్లో కీలక పాత్ర వహిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో పైపులైన్ ఏర్పాటు, సిమెంటు రోడ్ల నిర్మాణాలు, ప్రభుత్వ పక్కా భవనాల నిర్మాణాలు వేంగవంతం చేయడం.ఇళ్ల నిర్మాణాల్లో సిమెంటు, స్టీలు వంటి సామగ్రి లబ్ధిదారులకు అందించడం, నిర్మాణాలు నాణ్యతగా చేపట్టడం వంటి పనుల్లో ప్రధాన భూమిక పోషిస్తున్నాం.

– సింధూజ, ఇంజినీరింగ్ అసిస్టెంట్

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు



సంక్షేమ పథకలపై వివరిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి
డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

గంగాధరనెల్లూరు (కార్వేటినగరం): రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం రెండు కళ్లలాగా భావిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. గంగాధర నెల్లూరు మండలం విజం గ్రామ సచివాలయ పరిధిలోని ఎస్ఎస్ కొండ, క్రిష్ణంపల్లి, మిట్టకండ్రిగ, చింతారెడ్డిపల్లి, వలసపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు పొందిన వారికి బుక్‌లెట్లను పంపిణీ చేశారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదవారి కళ్లల్లో ఆనందం చూడాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అన్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే సీఎంగా ఉండాలని స్పష్టం చేశారు. అందువలన వచ్చే ఎన్నికల్లో జగనన్నను ఆదరించాలని కోరారు. నాడు–నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్ది విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్ గిరిజ ఐలురెడ్డి, ఎంపీపీ అనిత లోకేష్, ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, సర్పంచ్ రామక్క, ఎంపీటీసీ హనిత్ బాషా, మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన ప్రభుత్వం



సర్టిఫికెట్లు అందుకున్న వారితో మంత్రి రోజా, నియోజకవర్గ పరిశీలకులు మధుసూదన్ రెడ్డి

- జగనన్న సురక్షతో సేవలు సులభతరం
- 730 మందికి ఉచితంగా సర్టిఫికెట్లు, ఆధార్ సేవలు
- మంత్రి ఆర్కే రోజా

నగరి : ప్రభుత్వం ప్రజల పక్షాన ప్రజల నిలబడుతోందని.. జగనన్న సురక్షతో సేవలు సులభతరం చేసిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధి కీళపట్టు సచివాలయం వద్ద జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి మాట్లాడారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి, ప్రభుత్వ సేవలు ప్రజల చెంతకే తీసుకెళ్లిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ×గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అందిన సమస్యల పరిష్కారానికిగాను సచివాలయానికి రూ.20 లక్షలు విడుదల చేయడంతోపాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యక్రమం ద్వారా సర్టిఫికెట్లు, సేవలు అందిస్తున్నామన్నారు. ఒక్క కీళపట్టు సచివాలయ పరిధిలోనే రూ.30.36 కోట్ల మేర సంక్షేమం, అభివృద్ధి చేశామన్నారు. ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు 367, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 345, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు 5, విభజించిన రైస్ కార్డులు 2, రైస్‌కార్డు అడిషన్ 10, హౌస్‌హోల్డ్ విభజన ఒకటి చొప్పున సేవల పరంగా సర్టిఫికెట్లు ఇచ్చినట్లు వెల్లడించారు. ఒకేరోజు ఈ స్థాయిలో పనులు గత ప్రభుత్వంలో చేశారా?త ఒకమారు బేరీజు వేసుకోవాలన్నారు. తనకో విజన్ ఉందన్న చంద్రబాబు ఏనాడైనా ప్రజారోగ్యం, రైతులు, మహిళల గురించి ఆలోచించారా? అని సూటిగా ప్రశ్నించారు. గెలిస్తే హామీలు మరచిపోవడం.. ఓడిపోతే పారిపోవడం ఆయన నైజమని అపహాస్యం చేశారు. నగరి టీడీపీ ఇన్‌చార్జిగా తిరుగుతున్న వ్యక్తి నాలుకకు ఎముకలేదని, ఇష్టానుసారంగా వాగుతుంటాడని మండిపడ్డారు. అనంతరం నియోజకవర్గ పరిశీలకులు శ్రీకాళహస్తికి చెందిన మధుసూదనరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, నాయకులు చంద్రారెడ్డి, కౌన్సిలర్లు అణ్ణెమ్మ, భారతి, ఇంద్రయ్య, మున్సిపల్ సచివాయల కార్యదర్శి దయానిధి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, దేశమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ వేణుబాబు, నాయకులు యాకోబు, రమేష్ రెడ్డి, కృష్ణమూర్తి, ఎల్లప్పరెడ్డి, ఆనంద్‌కుమార్, మున్సిపల్ డీఈ నరేష్, సీడీపీఓ కృష్ణవేణి, ట్రాన్స్‌కో ఏఈ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంత త్వరగా ఇస్తారనుకోలేదు



నాకు కొత్తగా పెళ్లైంది. అయితే సంక్షేమ పథకాలకు హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో ఉమ్మడి కుటుంబంలోనే ఉన్నట్లు చూపుతుండడంతో సమస్యను ఇంటికాడికి వచ్చిన జగనన్న సురక్ష టీంకు చెప్పాను. వారు వివరాలు నమోదు చేసుకున్నారు. హౌస్‌హోల్డ్ సర్టిఫికెట్‌ను ఇప్పుడు ఇచ్చారు. ఈ పని జగనన్న సురక్షతో ఎలాంటి రుసుము, కష్టం లేకుండా ఇంత త్వరగా ఇస్తారని అస్సలు అనుకోలేదు. చాలా సంతోషంగా ఉంది.

– అముద, నంబాకం దళితవాడ, నగరి

ఖర్చులేకుండా ఇచ్చారు



మా నాన్న ఈ మధ్యనే చనిపోయారు. ఇంటికి సంబంధిత మున్సిపల్ పన్నులు మానాన్న పేరిటే ఉండడంతో నా పేరిట మార్చుకోవలసి వచ్చింది. ఇందుకు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ అవసరం. జగనన్న సురక్షలో ఈ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేశా. ఇప్పుడు ఉచితంగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇచ్చారు. దీని ఆధారంఆ మున్సిపల్ పన్ను నా పేరిట మారింది.

– నరేంద్ర, కీళపట్టు బీసీ కాలనీ

జగనన్న సురక్షపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఎంపీపీ మహా సముద్రం హేమలత

పెనుమూరు (చిత్తూరు అగ్రికల్చర్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్షపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎంపీపీ మహాసముద్రం హేమలత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ హేమలత అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జగనన్న సురక్ష పథకంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి సమస్యల పరిష్కారం చేపట్టాలన్నారు. ఇందుకోసం ప్రజా ప్రతినిధులు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌళిక సదుపాయాలను త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సాతంబాకం ఎంపీటీసీ యశోదారెడ్డి కోరారు. చార్వాకానిపల్లెలో పాఠశాల భవనం మరమ్మతులకు గురైనందున విద్యార్థులను అంగన్‌వాడీ భవనంలో ఉంచాల్సి వస్తోందని, వెంటనే పాఠశాల భవనానికి మరమ్మతులు చేపట్టాలని పెనుమూరు ఎంపీటీసీ సుభాషిణి తెలిపారు. పూనేపల్లె పాఠశాల భవనానికి మరమ్మతులు చేపట్టాలని కలవకుంట ఎంపీటీసీ కుసుమ కోరారు. ప్రభుత్వ కార్యక్రమాలకు సర్పంచులను ఆహ్వానించడం లేదని వైస్ ఎంపీపీ కోదండన్ తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ నీలకంఠేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ కళావతి, జెడ్పీటీసీ దొరస్వామి యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, సహకార సంఘ చైర్మన్ గోవిందరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


పకడ్బందీగా రీసర్వే : జేసీ



మాట్లాడుతున్న జేసీ బాలాజీ

పుత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డీ.కే.బాలాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందికి రీసర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం మండలాల సరిహద్దుల వద్ద స్టోన్ ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో ఫేర్ అడంగల్, అడంగల్‌లో రికార్డులను సరిచూసుకోవాలని జేసీ సూచించారు. మండలాల వారీగా చేయనున్న రీసర్వేలో 5 శాతం కన్నా ఎక్కువ వ్యత్యాసం ఉంటే ఆర్ఎస్‌డీటీ సంబంధిత రైతులను పిలిచి సరిచేయాల్సి ఉంటుందన్నారు. డీఐఓ రాఘవయ్య, తహసీల్దార్ పరమేశ్వరస్వామి, ఆర్ఎస్‌డీటీ స్వరూపారాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



పైపులైన్ పనులు ప్రారంభిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్

నగరి : మున్సిపల్ పరిధి టీఆర్ కండ్రిగలో రూ.10 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకుడు రామ్‌ప్రసాద్ రెడ్డి భూమిపూజ చేశారు. టీఆర్ కండ్రిగ శ్మశాన వాటికకు రూ.5 లక్షలతో నిర్మించనున్న రోడ్డును, రూ.3 లక్షలతో మురుగు కాలువల పనులను, ఇందిరమ్మ లేఅవుట్‌లో రూ.2 లక్షలతో తాగునీటి పైపులైన్ పనులను ఆయన ప్రారంభించారు. రెండు దశాబ్దాలుగా ఉన్న శ్మశానం రోడ్డు సమస్యను స్థానికులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ఆర్కే రోజా దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆమె నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభమయ్యేలా చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, కౌన్సిలర్ గాయత్రి, రామకృష్ణ, డీఈ నరేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సక్రమంగా బుక్ కీపింగ్

పాలసముద్రం : పొదుపు సంఘాల మహిళలు మొబైల్ బుక్ కీపింగ్‌ను సక్రమంగా నిర్వహించాలని ఐకేపీ ఏపీఎం ఫరీద్ మస్తాన్ తెలిపారు. శ్రీకావేరిరాజుపురంలో శుక్రవారం మండల సమాఖ్య సభ్యులకు, వీఓ లీడర్లకు ఆయన సమీక్ష నిర్వహించారు. రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీసీ చిరంజీవి, మురగయ్య, మంజుల, శోభ, వీఓ లీడర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో 11 రకాల సేవలు



ధృవపత్రాలను అందిస్తున్న జాయింట్ కలెక్టర్



లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

గంగాధరనెల్లూరు: జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా 11 రకాల సేవలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ పీ.శ్రీనివాసులు తెలిపారు. జగనన్న సురక్ష క్యాంపు సందర్శనలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కొత్త వెంకటాపురం గ్రామ సచివాలయాన్ని జాయింట్ కలెక్టర్ సందర్శించారు. జేసీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా జూలై 1 నుంచి ఆగస్టు 1 వరకు గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హత మేరకు జనన, కుల, ఆదాయ ధృవీకరణ వంటి 11 రకాల ధృవపత్రాలను ఉచితంగా మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రత్యేక అధికారి విద్యాసాగర్, చిత్తూరు డీఎల్‌డీఏ రవికుమార్, తహసీల్దార్ ఇన్నునాథన్, ఎంపీడీవో శ్రీదేవి, సర్పంచ్ కనకమ్మ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం : మండలంలోని తయ్యూరు, అంబమహారాజపురం సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి సుబ్రమణ్యంతో పాటూ తయ్యూరు సర్పంచ్ వరదమ్మ మాట్లాడారు. ప్రజలు ఊహించని రీతిలో ఇళ్ల ముంగిట్లో ప్రభుత్వం సేవలు అందిస్తోందన్నారు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సర్పంచ్‌లు ఉమా మహేశ్వరి, మల్లికమ్మ, తహసీల్దార్ లోకనాథపిళ్లై, ఎంపీడీఓ కష్టయ్య, మండల కన్వీనర్ మణి, నాయకులు మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, జనార్దన్, అమృతరాజ్, మణి, సుధాకర్ తంబి, ఉమాపతి, లోకనాథరాజు పాల్గొన్నారు.

నింద్ర: మండలంలోని నింద్ర, నేట్టేరి, గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ దీప మాట్లాడారు. పలువురికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అరుణ, తహసీల్దార్ అమరేంద్రబాబు, వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, వైస్ ఎంపీపీ శుభా, సర్పంచ్ వసంతమ్మ, జిల్లా మహిళా కార్యదర్శి మేరీ, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

విజయపురం (నగరి) : మండలంలోని ఇల్లత్తూరులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులకు మొత్తం 181 ధ్రువీకరణ పత్రాలను వైఎస్సార్ సీపీ నాయకుడు రాంప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని కొమరగుంట, పెరుమాళ్లపల్లె గ్రామ సచివాలయాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించారు. అనంతరం దరఖాస్తుదారులకు జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకరరావు, ఈఓపీఆర్డీ పురుషోత్తం, డీటీ కోమల తదితరులు పాల్గొన్నారు.

840 సర్టిఫికెట్ల పంపిణీ

పుత్తూరులో సర్టిఫికెట్లు పొందిన లబ్ధిదారులతో మంత్రి రోజా



పుత్తూరు రూరల్: పుత్తూరు మున్సిపాలిటీ ఎన్జీఓ కాలనీ సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో మంత్రి రోజా మాట్లాడారు. గతంలో ఒక్క సర్టిఫికెట్ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదని, జగనన్న సురక్షతో ఈ పరిస్థితి సమూలంగా మారిపోయిందన్నారు. అనంతరం 840 మందికి ఉచితంగా వివిధ సర్టిఫికెట్లు అందజేశారు. మహిళల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నగరి నియోజకవర్గ పరిశీలకులు మధుసూదనరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ హరి, వైఎస్ చైర్మన్ జయప్రకాష్, మైనారిటీ ఫైనాన్స్ డైరెక్టర్ మాహీన్, ఎంఎల్ఓ దిలీప్‌మొదలి, కన్వీనర్ ఏకాంబరం, కౌన్సిలర్లు వనిత, భానుమతి, భువనేశ్వరి, జయలక్ష్మి, రాజేశ్వరి, జాన్ కెనడీ, ఆలయ కమిటీ చైర్మన్లు రమేష్ బాబు, లారీమోహన్, వలంటీర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా 'అర్జున తపస్మాన్'



తపస్మాన్‌ను అధిరోహిస్తున్న అర్జున వేషధారి

నింద్ర: మండలంలోని అత్తూరులో నిర్వహిస్తున్న ద్రౌపదీ ధర్మరాజుల తిరునాళ్లలో భాగంగా శుక్రవారం అర్జున తపస్మాన్ కార్యక్రమం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. అర్జున వేషధారి ఒక్కో మెట్టు అధిరోహిస్తూ తపస్మాన్ పైకి చేరుకున్నాడు. అక్కడ నుంచి పువ్వులు , నిమ్మకాయలు భక్తులపైకి విసిరాడు. వాటిని చేజిక్కించేకునేందుకు ఎగబడ్డారు. సాయంత్రం ద్రౌపదీ సమేత పాండవుల విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు.

తిరునాళ్లకు హాజరైన మంత్రి

ద్రౌపదీ తిరునాళ్లలో శుక్రవారం మంత్రి ఆర్కే రోజా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆమె ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ద్రౌపదీ ఆలయంలో పూజలు

కార్వేటినగరం: స్థానిక ద్రౌపదీ ధర్మరాజుల స్వామివారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అధ్యక్షుడు సోమనాథ్ అమ్మ వారి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.